**ఆకాశవాణి హైదరాబాద్**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ 30.09.2024** **సమయం 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. **జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.**
2. **త్వరలో FIBER TO THE HOME - FTTH సేవలను సర్వత్ర పేరుతో హైదరాబాద్ లో ప్రారంభించనున్నట్లు BSNL సంస్థ తెలిపింది.**
3. **రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి 24 గంటల రైతు దీక్ష చేపట్టింది.**
4. **సుప్రసిద్ధ బహుభాషా నటుడు మిధున్ చక్రవర్తికి దక్కిన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును, అక్టోబర్ లో జరిగే 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో అందజేస్తారు.**

**-------**

**DSC**

**2024-డిఎస్సీ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ విడుదల చేశారు. 11 వేల 62 ఉపాధ్యాయుల భర్తీకి నిర్వహించిన ఈ పరీక్షలో 6 వేల 508 సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు, 2629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 727 లాంగ్వేజ్ పండిట్ పోస్టులు, 182 పిఇటి టీచర్లు, తదితర పోస్టులున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 1:3 నిష్పత్తి ఆధారంగా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. వచ్చే నెల 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామన్నారు. తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇచ్చి 65 రోజుల్లోనే నియామక ప్రక్రియను పూర్తి చేసిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల**

భర్తీ నిరంతర ప్రక్రియ అంటూ ఆయన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. రాష్ట్రంలో విద్య, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే ప్రణాళికలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. 100 నియోజకవర్గాల వ్యాప్తంగా యువభారత సమీకృత గురుకుల పాఠశాలలను 12 వేల 500 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. వంద నుంచి 125 కోట్ల రూపాయల వ్యయంతో ఒక్కొక్క పాఠశాల నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రయోగాత్మకంగా ఈ పాఠశాలలను కొడంగల్, మధిరలో ఏర్పాటు చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి చెప్పారు.

BSNL:

BSNL రెండు మూడు రోజుల్లో FIBER TO THE HOME - FTTH సేవలను సర్వత్ర పేరుతో హైదరాబాద్ లో ప్రారంభించనున్నట్లు సంస్థ CGM G రత్నకుమార్ చెప్పారు. అలాగే దేశీయ పరిజ్ఞానంతో అక్టోబరు నెలాఖరు నాటికి 4 G సేవలను అందించనున్నట్లు ఇప్పటికే ఈ విషయమై ప్రయోగాత్మకంగా పరిశీలించినట్లు CGM చెప్పారు.
BSNL రజతోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్ సర్కిల్ CGM వేడుకలను లాంఛనంగా ప్రారంభిస్తూ బెలూన్ ను ఎగురవేశారు.

DEEKSHA
హైదరాబాద్ ఇందిరా పార్క్ చౌక్ వద్ద బీజేపీ పార్టీఆధ్వర్యంలో రైతు హామీల సాధన దీక్ష చేపట్టారు. 24 గంటలపాటు నిర్వహించనున్న ఈ దీక్షలో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని బీజేపీ ఆరోపించింది. రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరికి బోనస్ సమస్యలు పరిష్కరించాలంటూ దీక్ష చేపడుతున్నట్లు ఆ పార్టీ పేర్కొంది. బిజెపికి చెందిన అనేకమంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, రైతులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే ఈ దీక్ష ఉద్దేశ్యమని అన్నారు. అనేక ముఖ్యమైన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది మంది రైతులను మోసం చేసిందని ఆ పార్టీ శాసనసభా పక్ష నేత ఇ. మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

**HC – HYDRA**

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ లో చేపట్టిన కూల్చివేతలపై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. ఈ విచారణకు కమిషనర్ రంగనాథ్ వర్చువల్ గా హాజరయ్యారు. న్యాయస్థానం ఉత్తర్వులు ఖాతరు చేయకుండా ఆదివారంనాడు కూల్చివేతలు ఎందుకు చేపడుతున్నారు అని హైడ్రా అధిపతిని, అమీన్ పూర్ తహసిల్దార్ ను హైకోర్టు ప్రశ్నించింది. చెరువుల విస్తీర్ణం, ఎఫ్ టి ఎల్, కూల్చివేతలపై అధికారులను న్యాయస్థానం ప్రశ్నించింది. అమీన్ పూర్ లో ఒక రోజు ముందు మాత్రమే నోటీసు ఇచ్చి ఇంటి భవనాలను ఎందుకు కూల్చివేశారని రంగనాథ్ ను న్యాయస్థానం ప్రశ్నించింది. మధురానగర్, బీరంగూడకు చెందిన డాక్టర్ మహమ్మద్ రఫీ తదితర నివాసితులు దాఖలు చేసిన రిట్ పిటిషన్ పై న్యాయమూర్తులు విచారణ చేపట్టారు. అమీన్ పూర్ మండలంలో ఒక ఆస్పత్రితో సహా వారి గృహాలను హైడ్రా నేలమట్టం చేసింది. గ్రామపంచాయతీ నుంచి నిర్ధారిత 24 మాసాల సమయంలో అన్ని అనుమతులు పొంది తాము ఇళ్ళు నిర్మించుకున్నామని బాధితులు న్యాయస్థానానికి తెలిపారు. ఈ కేసుపై తదుపరి విచారణను వచ్చే నెల 15కి వాయిదా వేశారు.

**RANGANATH**

కాగా మూసీనది సర్వేలో తమకెటువంటి పాత్ర లేదని హైడ్రా కమీషనర్ ఎ.వి. రంగనాథ్ స్పష్టం చేశారు. మూసీ వెంబడి నివాసం ఉంటున్నవారిని ఖాళీ చేయించడంలో తమకెటువంటి పాత్ర లేదని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో కూల్చివేతలు చేపట్టడం కానీ, ఇళ్ళకు మార్కింగ్

చేయడం కానీ తమ తరఫునుంచి జరగలేదని స్పష్టం చేశారు. మూసీ నది అభివృద్ధి సంస్థ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం కింద ఆ నది సుందరీకరణ ప్రాజెక్టును చేపట్టినట్లు రంగనాథ్ తెలిపారు.

MIM

బహదూర్ పురా ఎమ్మార్వో కార్యాలయం ఎదుట హైడ్రా కూల్చివేతలకు వ్యతిరేకంగా ఎంఐఎం నేతలు నిరసన తెలిపారు. ఈ నిరసనలో ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

రిటైర్ మెంట్

ఆకాశవాణిలో దీర్ఘకాలం సేవలందించిన డిప్యూటీ డైరక్టర్ ఇంజనీరింగ్ ఎస్. వెంకటలక్ష్మి ఈరోజు పదవీ విరమణ చేశారు. మూడు దశాబ్దాలు పైగా ఆకాశవాణిలో పని చేసిన వెంకటలక్ష్మి కశ్మీర్ సహా పలు ప్రాంతాలలో సేవలందించారు. సీనియర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా సేవలందించిన నేత విక్రమ్ కుమార్ కూడా దీర్ఘకాలం సేవలందించిన అనంతరం ఈరోజు పదవీ విరమణ చేశారు.

\- డెస్క్

BANDI SANJAY

కాళేశ్వరం ప్రాజెక్టు, మూసీ అభివృద్ధి ప్రాజెక్టుల పేరుతో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజా ధనం దోచుకుంటున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కరీంనగర్ లో ఈరోజు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ – మూసీ నది అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీ లక్షన్నర కోట్ల రూపాయలను దోచుకుంటోందని, ఇళ్ళ పత్రాల తనిఖీ పూర్తయినప్పటికీ కూడా ప్రజలను నిర్వాసితులను చేస్తున్నారని విమర్శించారు. నోటీసు లేకుండా ప్రభుత్వం స్వల్ప సమయంలో ఇళ్ళు ఖాళీ చేయమనడం భావ్యమా అని ఆయన ప్రశ్నించారు. హైడ్రాకు వ్యతిరేకంగా బిజెపి ఒక ర్యాలీని నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వం మానవతాదృష్టితో ఈ కూల్చివేతలు ఆపివేయాలని బండి సంజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**Bhadradri Kothagudem**

స్వచ్ఛత హి సేవ- 2024 కార్యక్రమంలో భాగంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ IDOC ప్రాంగణంలో.. మహిళా సంఘ సభ్యులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. స్వచ్ఛత హి సేవ, స్వచ్ఛదనం పచ్చదనం, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం, ప్లాస్టిక్ నిర్మూలన, మరుగుదొడ్డి నిర్మాణం మరియు వాడకం పై అవగాహన, ఇంకుడు గుంతల నిర్మాణం , ఉపయోగాలు అనే అంశాలపైన మహిళలు వేసిన రంగుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి అధికారులు బహుమతులు ప్రదానం చేశారు.

**AWARD**

ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తికి ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని ప్రకటించారు. వచ్చే నెల జరిగే 70వ జాతీయ చలన చిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో ఆయనకు ఈ అవార్డు ప్రదానం చేస్తారు. సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విషయం ప్రకటిస్తూ కోల్కతా వీధుల నుంచి హిందీ చలన చిత్ర శిఖరాల వరకు మిథున్ ప్రయాణం అనేక తరాలకు స్ఫూర్తి కలిగిస్తోందని అన్నారు. భారతీయ చలన చిత్ర రంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా దాదాసాహెబ్ ఫాల్కే ఎంపిక సంఘం ఈ పురస్కారాన్ని ప్రకటించిందని ఆయన చెప్పారు. 74 సంవత్సరాల మిథున్ చక్రవర్తి నట జీవితం మృణాల్ సేన్ దర్శకత్వం వహించిన మృగయా చిత్రంతో ప్రారంభమైంది. ఈ ఏడాది జనవరిలో పద్మ భూషణ్ అందుకున్న మిథున్ కి అంతకు ముందు మూడు జాతీయ చలనచిత్ర పురస్కారాలు లభించాయి. మిధున్ చక్రవర్తికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు.

మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాలో స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో MVS కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పారిశుద్ధ్య సిబ్బంది రైల్వే సిబ్బంది కలిసి స్వచ్ఛతహి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా MVS కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుభాషిణి ఆకాశవాణితో మాట్లాడుతూ ప్రజలకు పరిశుభ్రతపై తమ విద్యార్థులు గ్రామస్థాయిలోకి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

సౌండ్ బైట్ .

**TRANSFERS**

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు చెందిన 5గురు అధికారులను పరిపాలనా కారణాల మీద ఆకస్మిక తనిఖీ చేశారు. వీరిలో 4గురు జిల్లా రిజిస్ట్రారులు ఉన్నారు. వీరిలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రిజిస్ట్రార్ సి.హెచ్. అశోక్ కుమార్, కరీంనగర్ మోటర్ వెహికల్ ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్ స్థితప్రజ్ఞ, వరంగల్ రిజిస్ట్రార్ పి.ఫణీందర్, ఆదిలాబాద్ రిజిస్ట్రార్ ఎం. రవీందర్ రావు ఉన్నారు. వరంగల్ మోటర్ వెహికల్ ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్ గా యం.సుభాషిణి పూర్తి అదనపు బాధ్యతలు నిర్వరిస్తున్నారు.

**WEATHER**

ఆదిలాబాద్, కొమురం భీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ , జగిత్యాల, రాజన్ సిరిసిల్లా, కరీంనగర్, పెద్దపల్లి, జైశంకర్ భూపాల్ పల్లి, వరంగల్, హనుమకొండ, సిద్ధిపేట్, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ – మల్కాజ్ గిరి, వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే 7 రోజుల్లో రాష్ట్రంలో పలుచోట్ల ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని కూడా తెలియచేసింది. గత 24 గంటల్లో రాష్ట్రంలో ఒకటి, రెండు చోట్ల వర్షాలు పడ్డాయి.

## G-SPARC

అక్టోబర్ 3వ తేదీన హైదరాబాద్ లో వ్యాధినివారణ, నియంత్రణలకు సంబధించిన జి-స్పార్క్ అనే 3 రోజుల దక్షిణాది దేశాల మహాసభను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. హైద్రాబాద్ విశ్వవిద్యాలయం ఇస్ ఫెక్షస్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా, ప్రగ్యాస్ సస్టెయినబుల్ హెల్త్ అవుట్ కమ్ ఫౌండేషన్ కలిసి ఈ మహాసభలు నిర్వహిస్తున్నాయి. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొంటారని జి-స్పార్క్ అధ్యక్షుడు డాక్టర్ రంగారెడ్డి బుర్రి తెలిపారు. ఆయన జి-స్పార్క్ కో-ఛైర్మన్ ఆర్. గోవింద్ హరితో కలిసి విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు.

## CONGRESS – BRS

హైదరాబాద్ బంజారాహిల్స్ లో తెలంగాణభవన్ లో ఉన్న బిఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారు. సామాజిక మాధ్యమంలో రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ పట్ల దుష్ప్రచారం చేశారంటూ  బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడి చేశారు. తెలంగాణ భవన్ ముందు ఒక దిష్టిబొమ్మను తగుల బెట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అయితే కొద్దిసేపటి తర్వాత కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడినుంచి వెళ్ళిపోయారు.